చందా వివరాలు
ఆదివారం వారపత్రిక

సంవత్సరం చందా	రు 6-0-0	అర్ధసంవత్సరం చందా	రు 3-8-0
దినపత్రిక, ఆదివారంసంచికతో కలిపి—		ఆదివారం సంచిక గాక—	
సంవత్సరానికి	రు 26-0-0	సంవత్సరానికి	రు 20-0-0
అర్ధసంవత్సరం	13-8-0	ఆరుమాసాలకు	10-4-0
3 మాసాలకు	6-12-0	3 మాసాలకు	5-4-0

Reg. No. 1118.
విడిపత్రిక ఒక అణా.

ఆంధ్రపత్రిక

316462
Founder ; K. NAGESWARA ROW

VOL 32. THE ANDHRA PATRIKA MADRAS, SUNDAY, 13-5-1945 No, 35

భారతనాయకులను విడుదలచేయవలెను

చర్చిలుకు పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

లండన్, మే 11: 'ప్రశస్త ప్రాచీన నాగరికతకు ఆలవాలమైన భారతదేశము ప్రపంచశాంతి భద్రతలకు యెక్కువగా తోడ్పడవగియున్నది.' అని చెప్పుచు ఏప్రెల్ 19 వ తేదీన కొంతమంది పార్లమెంటు సభ్యులు ప్రధాని చర్చిలుకు లేఖ వ్రాసిరి.

ఈ లేఖలో విలియమ్ డోబీ, డి.ఎన్. ప్రిట్, విలియమ్‌గాలాచర్, జాన్ హిండ్ మున్నగు 15 మంది సంతకములు చేసిరి. లేఖ అందినట్లు ప్రధాని వీరికి తెలిపెను. లేఖలో ఈ క్రిందివిషయములు కలవు: భారతశాసనసభలో రాజప్రతినిధి ప్రభుత్వము 13 సార్లు వెంటవెంటనే ఓడిపోయెను. ఈ పరాజయములవల్ల ప్రజాప్రతినిధులకు భారతీయుల విశ్వాసమును బ్రిటను సంపూర్ణముగా కోల్పోయినదని సంశయ విరహితముగా ఋజువగుచున్నది. భారతదేశమునందలి బ్రిటిషుపరిపాలనము ప్రజల మైత్రితో న్యాయులేకుండ సాగింపబడుచున్నదని నూ యిందువల్ల ఋజువగుచున్న [illegible]

[illegible] కోరుచున్నాము. ఇట్టి విడుదల భారత ప్రతిష్ఠంభనాపరిష్కారమునకు తోడ్పడుట మాత్రమేగాక, భారతదేశములో జాతీయప్రభుత్వ స్థాపనమునకు గూడ సహకారియగును. శాన్‌ఫ్రాన్సిస్కో సభకు ప్రతినిధులను పంపవలసినది ఒక్క జాతీయ ప్రభుత్వము మాత్రమే. ఇప్పుడు శాన్‌ఫ్రాన్సిస్కో సభకు వెళ్లుచున్న భారత రాయబారవర్గమును రాజప్రతినిధి ఎంచుకొనెను. భారతప్రజల అభిప్రాయముతో గాని, పార్టీల అభిప్రాయముతో గాని ప్రమేయములేకుండ ఆయన రాయబారవర్గమును యెంచుకొనెను. ఈ రాయబారవర్గమును గాంధిగారు తీవ్రముగా ఖండించిరి. గాంధిగారివంటివారి అభిప్రాయమును మనము నిర్లక్ష్యము చేయరాదు. ప్రశస్త ప్రాచీన నాగరికతకు ఆలవాలమైన భారతదేశము ప్రపంచశాంతి భద్రతలకు యెక్కువగా తోడ్పడవగియున్నది."

కొలది వారాలలో జపాన్ సంధికి దోసిలి ఒగ్గుతుందా?

దూరప్రాచ్యంలో రష్యావైఖరిపై ఏకాన మిస్టే' వ్యాఖ్య

లండన్, మే 11: త్వరలోనే జపాన్ సంధి సూచనలు చేయడానికి ప్రయత్నించవచ్చునని అమెరికా 3 వ నౌకాదళాధిపతి అడ్మిరల్ హాల్సీ జోస్యం చెప్పినట్లు పసిఫిక్‌లో ఒకచోటనుంచి వచ్చిన ఒక వార్తనుబట్టి తెలుస్తోంది.

కాని జపాన్‌కు ఇంకోయుద్ధం చేసే శక్తి శేషించగా చేయకపోతే చాలా ప్రమాదం అనికూడా అతడన్నాడు.

'టొరెంటో స్టార్' పత్రికకు బెర్నె నుంచి వచ్చిన ఒక వార్తనుబట్టి, జపాన్ ప్రభుత్వం కొలదివారాలలో సంధి కోసం ప్రార్థించవచ్చుననే ఒకజపాను పత్రిక స్విట్జర్లాండు విలేఖరి వ్రాశాడని తెలుస్తోంది. రష్యన్లు మధ్యవర్తిత్వం వహిస్తారని కూడా టోక్యోలో అనుకొంటున్నారు.

జపాన్ రాజకీయదృక్పథం విచారాస్పదమే ఉంది

[illegible]

[illegible] రాజ్యాల మధ్యగల విభేదాలు సాకుగా తనపై నట్టిదెబ్బ పడదని జపాను అనుకోవడానికి అవకాశం ఉందనీ, జపాన్ క్రొత్త ప్రభుత్వంలో రష్యన్లనూ, ఆంగ్లేయులనూ తృప్తిపరచడానికి ప్రయత్నించగలవారున్నారనీ కూడా ఆ పత్రిక వ్రాసింది.

యుద్ధం సాగుతూ, ఆశలు కనపడుతున్నట్లైతే వాళ్లు తప్పకుండా ఇదే విధానాన్ని అవలంబిస్తారు.

మిత్రరాజ్యాలలో ఏకీభావం లేకపోవడం పసిఫిక్‌లో శాంతి ఏర్పడడానికీ, యూరప్‌లో శాంతి స్థిరపడడానికీ గూడా ఆటంకమే. విధానాలూ ఉద్దేశాలూ ఒకటిగానే ఉండాలనికాదు. కాని, ఒకరి సంగతి ఒకరికి బాగా తెలిసేవరకూ తగాదాలు ఉండనే ఉంటాయి. అవి ఉండడం వల్ల జపానువాళ్లకన్నా లాభపడేవాళ్లు లేరు అని ఆ పత్రిక వ్రాసింది.

విజయలక్ష్మికి కాలిఫోర్నియా గవర్నర్ ఆహ్వానం

శాసనసభలో ప్రసంగించమని

శాన్‌ఫ్రాన్సిస్కో, మే 11: వచ్చే సోమవారంనాడు కాలిఫోర్నియా శాసన సభలో ప్రసంగించవలసిందని ఆరాష్ట్ర గవర్నర్ ఎర్ల్ వారెన్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌ను ఆహ్వానించాడు. శ్రీమతి విజయలక్ష్మి అందుకు అంగీకరిస్తూ ఇలా తెలియజేసింది. "చాలా సంతోషపూర్వకంగా గవర్నర్ ఆహ్వానాన్ని అంగీకరిస్తున్నాను. కాలిఫోర్నియా శాసన సభ్యులకు భారత స్వాతంత్ర్య సమస్యను గురించి నా శక్తికొద్దీ వ్యక్తపరచడానికి ప్రయత్నిస్తాను."

కాలిఫోర్నియా శాసన సభలో ప్రసంగించే గౌరవం ఇప్పటివరకు ఏ భారత స్త్రీకిగాని, పురుషుడికిగాని లభ్యంకాలేదు.

భారతదేశమునకు అమెరికా సహాయము

రూజువెల్టుసతి విజ్ఞప్తి

న్యూయార్కు, మే 11: 'అమెరికా యందంతటను అసంఖ్యాకములగు పట్టణములలోను, పల్లెలలోను సంఘములు యేర్పడుచున్నవి. భారతీయుల సహాయార్థము ఆహారపదార్థములు, మందులుకొనుటకుగాను ఈ సంఘములనుండి క్రమము తప్పకుండ గ్రాంట్లు యివ్వవలెను. ఇట్లు చేసినయెడల భారతీయుల బాధలు తొలగించుటకు అమెరికావారు చేయుచున్న పనులలో మన పట్టణప్రజలును, పల్లెలప్రజలును పాల్గొన్నవారగుదురు' అని రూజువెల్టు సతి నేడు విజ్ఞప్తి గావించెను.

ఈ సహాయకార్యక్రమోద్దేశ్యమును వివరించిచవిమొదట రూజువెల్టుసతి 'మైసెల్ఫ్' అను శీర్షిక క్రింద ఈ విధముగా వ్రాసెను. భారతదేశము చాలదూరమున నున్నట్లు కనుపించుచున్నది. కాని మన మానసములనుండి ఈ దూరభావమును దేశోపకారనుగా తొలగించుకొనవలసియున్నది. ప్రస్తుతసమయమున మన సైనికులనేకులు భారతదేశములో వున్నారు. వారుతిరిగివచ్చి అచ్చటి ప్రజలనుగూర్చియు వారి యిబ్బందులనుగూర్చియు మనకు తెలిపెదరు. మన జాతివారికి ఐక్యభావ

(2 వ పేజీ చూడుడు)

యూరప్ నుంచి సేనలు రావడంతో జపాన్ దిగ్బంధం

పశ్చిమ హ్యూనాన్‌రాష్ట్రంలో చైనావారివిజృంభణ

లండన్, మే 11: జపాన్ నావికా సముద్రంలో గల సరఫరా మార్గాలను నాశనం చేయడానికి ప్రబలప్రయత్నములు జరుగుతున్నాయని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాశాడు. టోక్యోకూ సింగపూరుకూ గల మార్గాలను కోరగావుంచడం చాలావరకు పూర్తి అయింది.

అమెరికా 8 వ విమానదళంలో చాలాభాగం యూరపునుంచి పసిఫిక్‌కు రావడంతో జపాన్‌కు దిగ్బంధం హెచ్చునుంది. ఈ విషయాన్ని జనరల్ జేమ్స్ డూలిటిల్ వెల్లడి చేశాడు.

డూలిటిల్ విమానాలు జపాన్ ప్రధాన భూభాగంపై ఇవ్వాళ రెండుసార్లు దాడి చేశాయి. గోజున్నరలో 3 తరఫాలు దాడులు జరిగాయి. ఇవ్వాళ దాడికి గురైనవి క్యూషూదీవి దక్షిణభాగంలో ఉన్న లక్ష్యాలు.

మిత్రరాజ్యాల బలగంఅంతా సమీకృతం అవడంతో జపాన్ బేషరతుగా లొంగిపోక తప్పదని వాషింగ్టన్‌లో సైనిక వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

చైనావారి విజృంభణ

చుంకింగ్, మే 11: పశ్చిమ హ్యూనాన్ రాష్ట్రంలో చైనావాళ్లు పెద్ద ఎత్తున విజృంభణ ప్రారంభించారు. చిక్యాంగ్‌మీదికి పోవాలన్న జపాన్‌వారి ప్రయత్నం విఫలమైంది. ఫుంజుకొన్న చైనా బలగాలు తమ సానికసంపత్తితో జపాన్ సేనలను తూర్పుదిశగా పాచ్‌చింగ్‌కి వెంటాడుతున్నాయి. ఈప్రదేశం చిక్యాంగ్‌కు 100 మైళ్లలో ఉంది.

హాంకాంగ్‌కు వాయవ్యాన 200 మైళ్ల దూరానవున్న లావ్‌చౌ జపాన్‌వారి చేతుల్లో ఉంది. ఈనగరంపై చైనావారు 3 వైపులనుంచి ముట్టడి సాగిస్తున్నారు.

ఉత్తర చైనాలో [illegible] 20 వేలమంది జపాన్ సైనికులు [illegible]

[illegible]

సర్ ఫిరోజ్ తిరుగు ప్రయాణం

ఫ్రిస్కో సభలో ఆయనపనిపూర్తి అయింది!

శాన్‌ఫ్రాన్సిస్కో, మే 11: శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశంలో పాల్గొంటున్న భారతప్రతినిధి సర్ ఫిరోజ్‌ఖాన్‌నూన్‌గారు ఆదివారంనాడు ఇక్కడనుంచి లండనుకు ప్రయాణమై వెళ్తున్నారు. లండనునుంచి ఢిల్లీకివెళ్లి వైస్రాయికార్యవర్గంలో రక్షణశాఖాసభ్యుడుగా తనపనిని తాను చూసుకుంటాడు.

జర్మనీలో ఒక్కనాజీపురుగైనా లేకుండా గాలించివేస్తాము

జర్మనీపై మిలిటరీ పాలనకు అమెరికన్ ఏర్పాట్లు

వాషింగ్టన్, మే 11: నాజీ రహస్యోద్యమాన్ని కనిపెట్టడానికీ, దమనకాండ నిర్బహిరంగంగా దాన్ని అణగద్రొక్కివేయడానికి ఒక ప్రత్యేక ఇంటెలిజెన్స్ శాఖను స్థాపించబోతున్నట్లు అమెరికా యుద్ధకార్యాలయం ప్రకటన తెలియజేస్తున్నది. అమెరికనులు ఆక్రమించిన జర్మన్ భూభాగంలో ఈ శాఖ అమెరికన్ మిలిటరీ ప్రభుత్వ ఆధ్వర్యంకింద పనిచేస్తుంది. అమెరికన్ పరిపాలకవర్గాన్ని కేంద్ర జర్మన్ ప్రభుత్వ పద్ధతిలో 12 ఉపశాఖలుగా విభజిస్తారు.

నాలుగురాజ్యాల కంట్రోలు సంఘంలో జనరల్ ఐసెన్‌హోవర్ అమెరికన్ ప్రతినిధిగా పనిచేస్తాడు. దీనికి సంబంధించిన నిర్ణయం యాల్టాసమావేశంలోనే జరిగింది. లెఫ్టినెంట్ జనరల్ లూసియస్ క్లే ఐసెన్‌హోవర్‌కు సహాయోద్యోగిగానూ, జర్మనీకి డిప్యూటీ మిలిటరీ గవర్నర్‌గానూ పనిచేస్తాడు.

అమెరికన్ విమాన, నౌకా, సైనిక దళాలు బ్రిటిష్, రష్యన్, ఫ్రెంచిసేనలతో సహకారం జరిపి జర్మనీపై అమలుపరచవలసిన మిలిటరీ పరిపాలనా విధానాన్ని సమగ్రంగా నిర్ధారణ చేసినవి. అని కూడా అమెరికన్ యుద్ధశాఖ ప్రకటన తెలుపుతున్నది.

అమెరికన్ ఆక్రమిత భాగంలో ఏర్పడే 12 ఉపశాఖలూ జర్మన్ ఏజెన్సీలను, పరిశ్రమలను నాజీపురుగు లేకుండా గాలించివేస్తవి. అమెరికన్ రహస్య ఇంటలిజెన్సీశాఖ జర్మనీలో నాజీవాసన అన్నమాట లేకుండా చేయడానికి నిర్ణయించిన కార్యక్రమంపై జనరల్ క్లేపట్ల బాధ్యత వహించి పనిచేస్తుంది. ఎక్కడెక్కడవున్న నాజీ ఏజంట్లనూ గాలించి సంహరిస్తుంది.

పబ్లిక్ ఇన్ఫర్మేషన్‌శాఖ వార్తాపత్రికలపైనా, రేడియోలపైనా, ఫిలిములపైనా ఆధ్వర్యం వహిస్తుంది. సత్యప్రచారంచేసే రేడియోలకు పత్రికలకూ ప్రోత్సాహం ఇస్తుంది.

పబ్లిక్ రిలేషన్స్‌శాఖ వార్తలపై సెన్సార్‌షిప్ అధికారాన్ని చెలాయిస్తూ ప్రకటనలు చేస్తుంటుంది. అమెరికన్ సైన్య, నౌకా, వైమానికదళాలు జర్మనుల ఆయుధ విసర్జననుగురించీ, నాజీ సైనికోద్యోగనను గురించీ శ్రద్ధవహిస్తుంది.

తిరిగి జర్మన్ సేనానుల అధికార ప్రాబల్యం?

మిత్రమిలిటరీ ఉద్యోగుల ఆందోళన

(యునైటెడ్ ప్రెస్)

లండను, మే 11: జర్మన్ సేనానాయకులు జయప్రదంగా, పద్ధతిలో లొంగిపోయినందుకు మిత్రరాజ్య మిలిటరీ అధికారులు బహు చింతపడుతున్నారని "ఈజనింగ్ స్టాండర్డ్" పత్రిక విలేఖరి డ్రుమిల్టన్ జనరల్ ఐసెన్‌హోవర్ కార్యాలయం నుంచి వ్రాస్తున్నాడు. అతడు ఇంకా ఇలా కూడా తెలియజేస్తున్నాడు. "జర్మనీ పరాభూతమై పోయినప్పటికీ, నాజీ హైకమాండ్ అంటే జర్మన్ ప్రజలకు గౌరవాభిమానాలు ఉన్నందుకు మిత్రరాజ్య సీనియర్ మిలిటరీ ఆఫీసర్లు కొంత ఆందోళన పడుతున్నారు. జర్మన్ జాతి నెల్లాచెదరై పోయినప్పటికీ, నాజీ హైకమాండ్‌పై ప్రజలకు స్థిరమైన ఆదరణ ఉన్నట్లే వ్యక్తమౌతున్నది. ఓడిపోయినప్పటికీ, గౌరవప్రదంగా ఓడిపోయేట్లు చేయవలసిన బాధ్యత హిట్లర్‌దే అనే అంశాన్ని జర్మనుసేనలు ప్రజల చేత నమ్మించగలిగారు.

ప్రపంచ దృష్టిలో ఈయుద్ధం సాగించడంలో నాజీపార్టీకి ఎంతబాధ్యత వున్నదో, జర్మన్ మిలిటరీ శాఖకుకూడా అంతే బాధ్యతవున్నమాట నిజం. మిలిటరీ ఆక్రమణ పూర్తికాగానే, జర్మనీలో ఏప్రభుత్వం ఏర్పడినప్పటికీ జర్మన్ సేనానులు తెరవెనుకవుండి బలీయమైన అధికారాన్ని ఏర్పాటు చేసుకోడానికి ప్రయత్నిస్తారు."

రెండు వేలమంది అరెస్టు

లండన్, మే 11: జనరల్ డెంప్సే మిలిటరీ పాలకవర్గానికి చెందిన న్యాయశాఖాధికారులు నాజీపార్టీ సభ్యులనూ, గెస్టాపోదళ సభ్యులనూ, రాజకీయంగా అనుమానం వున్నవారినీ జర్మన్లతో సహకారంచేసిన మిత్రరాజ్య సంబంధీకులనూ దాదాపు 2000 మందిని అరెస్టు చేశారని రాయిటర్ రాజకీయ విలేఖరి డూన్ క్యాంప్‌బెల్ వ్రాస్తున్నాడు.

జర్మను జైళ్లశాఖ ఉద్యోగులు కూడా కొందరు అరెస్టయినారు. జైళ్లలో వున్నవారు తగిన తిండిలేక అతినీరసంగా వున్నారు. అరెస్టయిన వారిపై ఇంకా మరణదండనలను విధించలేదు. బెల్సెన్ పట్టణ కంసెంట్రేషన్ క్యాంపు అధిపతి క్రేమర్ కూడా అరెస్టయిన వారిలో ఒకడు. చాలా పట్టణాలలో స్థానికసన్నుల వసూలు ప్రారంభమైంది.

డా॥ పట్టాభిగారు

ఇంకో ఆరునెలలు ఖైదు

మదరాసు, మే 12: డా॥ పట్టాభి సీతారామయ్యగారు ఏప్రెలునుండి యింకో ఆరునెలలు నిర్బంధమునందుండునట్లు ఇండియా ప్రభుత్వంవారు ఉత్తరువు చేసినట్లు అధికారరీత్యా నేడు తెలుపబడెను. వీరు ప్రస్తుతం వేలూరు జెయిలు నందున్నారు.

త్వరలో నాయకత్రయ సమావేశము

లండన్‌లోజరుగవచ్చునని ఊహలు

లండన్, మే 11: చర్చిలు కోరిక్గ్రైపై నాయకత్రయ సమావేశం అచిరకాలంలోనే లండన్లో జరుగవచ్చునని న్యూయార్కునుంచి వచ్చిన ఒక వార్తను బట్టి తెలుస్తోంది.

ఈ సమావేశం జరిగితే స్టాలిన్, ట్రూమన్ మొదటి పర్యాయం లండన్ రావడం జరుగుతుంది. యూరప్ వున్నన్ని క్లిష్ట సమస్యల సక్రమపరిష్కారం, [illegible]

[illegible]

బ్రిటన్ ఋణం రెండున్నర రెట్లు పెరిగింది

బాకీలు ఎగబెడుతుందా?

లండన్, మే 9: ఐరోపాలో యుద్ధం ముగిసిపోయింది. ఇక ఇంగ్లండు తన ఆర్థిక ఖర్చులను తట్టుకోవటానికి తగిన తాహతు లేనిదౌతుందా అని ఇక్కడ తీవ్రంగా చర్చిస్తున్నారు.

ఋణదాతల-ముఖ్యంగా ఇండియా బాకీ ఎగవెయ్యటానికి బ్రిటను ఈ పన్నాగం వేస్తోందని అన్నవారిని టోరీలు కొందరు తీవ్రంగా విమర్శిస్తున్నారు. సర్ జాన్ అండర్సన్ అధికారదృష్టి ఏమో బక్షటు ప్రసంగంలో ఏకరువు పెట్టేశాడు. కాని ఆర్థికశాస్త్ర ప్రవీణులు దాన్ని అంగీకరించటంలేదు.

న్యూస్ క్రానికల్ ఇలా వ్రాసింది: "యుద్ధం మన్ని నాశనం చెయ్యలేదు." ఇదివరకు కన్న ఇప్పుడు మనస్థితి బాగానే ఉంది. మన జాతీయఋణం రెండున్నర రెట్లు పెరిగింది. అనగా 22,00 కోట్లపౌన్లవరకు ఋణం పెరిగింది. ఈ ఋణపత్ర ఆసాములకు సాలీనావచ్చే అయివజులో 7% అయివజు ఋణపత్రాలమీద లభించే వడ్డీ మొత్తం కావలెను. (యు. ప్రె.)

ప్రాగ్‌లో ప్రశాంతపరిస్థితి

లండన్, మే 11: చెకస్లొవేకియా రాజధాని ప్రాగ్‌లో పరిస్థితి ప్రశాంతమైందని ప్రాగ్ రేడియోలో చెప్పారు. జర్మన్ల ప్రతిఘటన ముగిసింది.

"ఫాసిస్టు దురాక్రమణకు కాంగ్రెసు నాయకులు మొదటినుంచీ బద్ధవిరోధులే"

ఆంథొనీ ఈడెన్‌కు విజయలక్ష్మి సమాధానం

శాన్‌ఫ్రాన్సిస్కో, మే 11: బ్రిటిషు విదేశాంగమంత్రి ఆంథొనీ ఈడెను ప్రసంగించిన సమావేశంలో దాదాపు 800 మంది విలేఖరులు పాల్గొన్నారు. ఈడెను ప్రకటనపై శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇలా వ్యాఖ్యానిస్తున్నది:

"వేలకు వేలమంది భారతీయ నాయకులను బ్రిటిషు ప్రభుత్వం ఒక్కుమ్మడిగా అరెస్టుచేసి, నిర్బంధించింది. భారతీయులలో ఏకాభిప్రాయం కుదరకుండా చేయడానికే ప్రభుత్వం ఈ ఎత్తు వేసింది. ఏ వేళా తెలియని ఆశలతో ఆంథొనీ ఈడెన్, ఆయన అనుచరులు ప్రపంచ [illegible]

[illegible]

విజ్ఞప్తి ప్రచారానికి నిరాకరణ

ఫ్రిస్కో, మే 11: భారత సమస్యను గురించి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ పంపిన విజ్ఞప్తి ప్రతులను మిత్రరాజ్య ప్రతినిధులలో అధికారపూర్వకంగా ప్రచారం చేయడానికి వీల్లేదని సభా కార్యదర్శి విజయలక్ష్మికి తెలియజేశాడని రాయిటర్ ప్రత్యేక విలేఖరి స్టాన్లీబర్చ్ వ్రాస్తున్నాడు. ఐతే, శ్రీమతి విజయలక్ష్మి పండిట్ మొదటనే ఈ విజ్ఞప్తి ప్రతులను సభ్యులందరికి అందజేసినట్లు తెలుస్తున్నది.

గా వుంచేవున్నదని ఆంథొనీ ఈడెన్ [illegible]

[illegible]

భారతసమస్య: ఫ్రిస్కో ప్రతినిధుల సానుభూతి

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ సంతృప్తి

శాన్‌ఫ్రాన్సిస్కో, మే 11: "హిందూ" పత్రిక న్యూఢిల్లీ విలేఖరి బి. శివరావుగారు అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్‌కు ఈ విధంగా వ్రాస్తున్నారు:

భారతసమస్యను గురించి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ పంపిన విజ్ఞప్తిని మిత్రరాజ్యప్రతినిధుల సమావేశంలో అధికారపూర్వకంగా ప్రచారం చేయరని తెలుస్తున్నది. ఈ విజ్ఞప్తిని ప్రచారం చేసి, చర్చించడం ఉచితమా అనే విషయంపట్ల శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశకర్తలలో ఏకాభిప్రాయం లేదు.

విజ్ఞప్తి ప్రతిని ఒకదాన్ని పంపినందుకు అమెరికా విదేశాంగ శాఖతరఫున ఎడ్వర్డు స్టెటినియస్ శ్రీమతి విజయలక్ష్మికి కృతజ్ఞతను అందజేశాడు. విజ్ఞప్తిని తప్పకుండా చదువుతానని కూడా అమెరికా విదేశాంగమంత్రి తెలియజేశాడు.

ఈ విజ్ఞప్తి ప్రతులు ఫ్రిస్కో సమావేశంలో పాల్గొంటున్న ప్రతినిధులందరికీ పంపించింది. ప్రతినిధులు సానుభూతితోనే స్వీకరించారు. భారత సమస్యను బలపరుస్తామని కూడా విజయలక్ష్మి పండిట్‌కు సమాధానాలు ఇచ్చారు.

ప్రస్తుతం నిర్బంధంలో వున్న భారత నాయకులందరూ జపానువారితో సహకారం చేయాలని ఉత్సాహపడ్డారని బ్రిటిషు విదేశాంగమంత్రి ఆంథొనీ ఈడెన్ చేసిన ప్రకటనకు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ సమాధానం ప్రకటించింది.

శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశానికివచ్చిన చాలామంది ప్రతినిధులతో శ్రీమతి విజయలక్ష్మి పండిట్ కలుసుకొని సంప్రతించింది. భారత సమస్యను గురించి ఈ ప్రతినిధులు బాగా అవగాహనచేసుకుని బలపరుస్తున్నందుకు ఆమె చాలా సంతోషపడుతున్నది.

నాయకులను విడుదల చేయవలెగునని వేవెలుఆశ

లండను, మే 11: 'భారత దేశములో వివిధపక్షములవారికి ఒడంబడిక సఖ్యభావము కుదుర్చుటకు నూతనప్రయత్నము గావింపవలసిన సమయము వచ్చినదని వేవెలు ప్రభువు నమ్ముచున్నాడు. డైహార్డులు ఆయనను తీవ్రముగా ప్రతిఘటించుచున్నప్పటికి, తన ప్రయత్నములు అనుకూలంగా పరిణమించినట్లు త్వరలో ఆయన ప్రకటించు అవకాశము లేకపోలేదు' అని లండను పత్రికయగు 'న్యూస్ వీక్లి' ఈ వారపు సంచికలో వేవెలు ప్రభువు జీవితచరిత్రమును ప్రకటించుచు చెప్పుచున్నది. 'సైనికుడైనప్పటికి, న్యూఢిల్లీలో రాజప్రతినిధి పదవి స్వీకరించిన సమయమున తాను సివిల్ అధికారిగానే వున్నానని వేవెలు ప్రకటించియుండెను. ఆయన యిచ్చిన ఇంటర్వ్యూలలో సైనిక దృక్పథమును గాక, రాజకీయ దృక్పథమును వెల్లడిచేసినందుకు భారతనాయకులు సంతోషమును, ఆశ్చర్యమును ప్రకటించియుండిరి. ఆ నాయకులు యిప్పుడు జైళ్లలో వున్నారు. వారిని విడుదల చేయించవలెనని రాజప్రతినిధి ఆశించుచున్నాడు' అని పత్రిక వ్రాయుచున్నది. (యు. ప్రె.)

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

నువ్వులనూనె సప్లయి

1945 మే, జూన్ నెలలలో [illegible] నువ్వులనూనె సప్లయి చేయుటకు సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి.

కావలసిన మొత్తము నూనె 200 టన్నులు దిగువ విధముగా సప్లయిచేయవలెను.

150 టన్నులు రాయపురం స్టాక్ డిపోకు.

50 టన్నులు బెజవాడ స్టాక్ డిపోకు.

పై మొత్తము రెండుమెలలకు సమానముగా అనగా ప్రతినెల రాయపురం స్టాకు డిపోకు 75 టన్నుల వంతునయున్నూ, బెజవాడ స్టాక్ డిపోకు 25 టన్నుల వంతునయున్నూ సప్లయి చేయవలెను.

సప్లయిచేయుటకు ఆఫరు దిగువ సివిల్ డిస్ట్రిక్టులనుంచి ఆయా నెలసరి మొత్తము లలో వుంచవలెను.

ఆఫరుచేయుకోవన సివిల్ డిస్ట్రిక్టులు	1945 మే, జూన్ నెలలలో నెలసరి సప్లయి మొత్తము	డెలివరీ చేయవలసిన స్థలము
సేలం	50 టన్నులు	రాయపురం
ప॥ గోదావరి	50 ..	.. (25 టన్నులు) బెజవాడ (25 టన్నులు)

సప్లయిచేయబడు నువ్వులనూనె పరిశుభ్రమైనదిగాను, కలితీలేనిదిగాను, శ్రేష్ఠమైన నువ్వులనుంచి తీసినదిగాను వుండవలెను. కన్‌సైన్‌మెంటులనుండి మాదిరీలు తీసి, పరీక్షార్థమై గిండీలో గవర్నమెంటు అనలిస్టుకు పంపబడును. దానిలో కలితీ వున్నదని రిపోర్టు చేయబడినయెడల, పరీక్షకైన ఖర్చులు కంట్రాక్టరునుండి వసూలు చేయబడును. మరియు అతని సెక్యూరిటీ డిపాజిటు ఖుక్తపరచు కొని, మొత్తముకంట్రాక్టు రద్దుచేయబడును.

కంట్రాక్టులో నిర్ణయించుకొనిన మొత్తం కంటె హెచ్చుగా భాగములుగా డెలివరీ చేసినయెడల, అదనపు ఖర్చులను కంట్రాక్టరులనుండి చార్జి వసూలుచేయబడును.

ఖరీదు ఒకొక్కొక్క వీశెకు తెలియపరచవలెను వీశె అనగా నికరము 3½ పౌనులు రాయపురం స్టాకుడిపోకు, బెజవాడ స్టాకు డిపోకు ఉచితంగా డెలివరీ యివ్వవలెను.

ఖరీదు కంట్రాక్టు పూర్తికాలమునకు ఒకే రీతిగావుండి, అమ్మకమున్నూ చేరి వుండవలెను.

మొదటు నూనె కంట్రాక్టరు స్వంత డబ్బాలలో సప్లయి చేయవలెను. డెలివరీ చేసినప్పు డెల్లను, సదరు నూనె డబ్బాలకు బదులుగా సమానరకముగల రైల్వే డబ్బాలు వాపసు చేయబడును. కంట్రాక్టు పూర్తి అయినతరువాత నూనె సప్లయిచేసిన డబ్బాలన్నియు ఖాళీగా తిరిగి వాపసు చేయబడును. ఈ విధంగా, నూనె డెలివరీ చేసినప్పు డెల్లను తిరుగు రవాణాలో ఖాళీ డబ్బాలు వాపసుచేయబడు మందును. రెంటు [illegible] బండ్లచార్జి టెండరుదారే చెల్లించవలెను.

టెండర్లు 1945 మే 17-వ తేది మ॥ [illegible] గంటలకు ముగింపబడును.

మద్రాసు, పార్కుటౌను, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే పెర్మనెంట్ అండ్ క్యాషియర్ వద్ద ధరావతు మొత్తము రు 250/-లు చెల్లించి సదరు చలానా రశీదును టెండరుతో జతపరచి పంపవలెను. ఆ ధరావతు సొమ్ము తిరిగి వాపసుచేయబడును.

గెలుపొందిన టెండరుదారు, కంట్రాక్టును సక్రమముగా నెరవేర్చుటకు గాను లోగడ చెల్లించినధరావతు మొత్తముకాక అదనముగా రు 2000/-లు నగదు సెక్యూరిటీ డిపాజిటు కట్టవలెను. దీనికి వడ్డీలేదు.

వరలు సీలుకవర్లలో పంపుచు కవరుపైన ఉగా విశదముగా వ్రాయవలెను. "ఎం. అండ్ ఎస్.ఎం.రైల్వే గ్రయిన్ షాపులకు నువ్వు నూనె సప్లయి."

ప్రస్తుతము కంట్రాక్టుప్రకారము నువ్వు నూనె సప్లయిచేయుటకు యింకను బాకీపడి యున్నయెడల అట్టి సప్లయిదారులకు రెండవ ప్రాముఖ్యము మాత్రమే యివ్వబడును.

తక్కువగాని డిపాజిటు గ్రాహ్యములుగా అంగీకరింపబడవు.

దీనికి ప్రత్యేకముగా టెండరుఫారం లేదు. టెండరుదారులు తమ టెండర్లను సాధారణ కాగితాలలో పంపవచ్చును.

తక్కువ టెండరుగాని, మరియే టెండరుగాని అంగీకరింపవలసిన బాధ్యత కంపెనీ వారికి లేదు. అవసరమైనచో కంట్రాక్టులో కొంతభాగమే యివ్వుటకు రైల్వేవారికి అధికారము కలదు.

Park Town, Madras. 8—5—45. | Dy. General Manager, (W. P.)

ప్రకటన

సత్తెనపల్లిలో మా ఆంధ్రదిన, చిత్రవార, భారతిపత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ యక్కల రామకోటయ్య గారిని న్యూస్ వెండరుగా నియమించినాము.

మేనేజరు.

గంటలపంచాంగం

పార్థివ సం॥ వైశాఖ శు॥ విదియ

1945 సం॥ మే 13 ఆదివారం

[illegible] రా 10-27 [illegible] రా 10-19 వ [illegible] 2-43 [illegible] 4-15 వ

మే 14 తదియ సోమవారం

[illegible] రా 8-50 మృగ రా 9-28 [illegible] 5-43 [illegible]

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ వైశాఖ శు॥ విదియ
ఆదివారము

జర్మనీ ఆక్రమణ

"జర్మనీ సైన్యము పూర్తిగా ధ్వంసమై పోయినది. కాని జర్మనీ ప్రజను నాశనము చేయ తమకూ, మాపు మాపడమూ ఇష్టములేదు." అని మార్షల్ స్టాలిన్ విజయ దినోత్సవ సందేశములో విస్పష్టముగ ప్రకటించినారు. యూరపు యుద్ధము తమకు ప్రతికూలముగ తిరిగి నప్పటి నుండియు నాజీనాయకులు "మిత్ర విజయంవల్ల జర్మనీ నామరూపాలు లేకుండ పోతుంది. జర్మన్ ప్రజలు దారుణమైన బాధలను అనుభవించవలసి వుంటుంది" అని హెచ్చరిక చేస్తూ ప్రజలలో మిత్రరాజ్యముల యెడల ద్వేషభావమును రగుల్కొల్పుతూ, మిత్ర సేనల ప్రతిఘటింప ప్రజాశక్తిని సంఘటిత మొనర్చిరి. యుద్ధానంతరము జర్మనీ యెడల మిత్రరాజ్యముల వైఖరి ఎలావుండునో స్పష్టపరచి నాజీనాయక బృంద అసత్య ప్రచారమునకు ఆధారము లేకుండా చేసిన మూడవ రైక్‌పరిపాలనా యంత్రము ప్రజా విప్లవ జ్వాలలో అంతరించిపోతుం దనీ, కనుక మిత్రనాయకులు వెన్వెంటనే జర్మనీ విషయమై తమ ఉద్దేశ్యముల ప్రకటించవలసినదని కరుడుగట్టిన కన్సర్వేటివులు సైతము బ్రిటిషు ప్రభుత్వమును హెచ్చరించుచూ వచ్చిరి. కాని నేటివరకూ విస్పష్టమైన ప్రకటన ఏమియూ జరిగియుండలేదు.

రష్యాయుద్ధమున దిగిన తరువాత, సోవియట్ నాయకులకోరిక వల్ల బ్రిటిషు రాజ్యాంగ నేత్తల కోరిక కొంత మార్పు చెందినదే గాని, బ్రిటన్‌లో నేటికిని అధిక సంఖ్యాకులు జర్మనీని పూర్తిగా నొక్కివేయవలెననే తలంచుచున్నారు. ఈ బృందము నాయకులు వాన్సిట్టార్ట్ ప్రభువు నాజీ జర్మనీ యుద్ధము ప్రకటించినది మొదలు జర్మనీని అధఃపాతాళమునకు అణగదొక్కివేయాలని నిరంతర ప్రచారము చేయుచూ వచ్చిరి. కాని 1942 నవంబరు 6 వ తేదీన మార్షల్ స్టాలిన్ సోవియట్ సేనల లక్ష్యము నాజీ జమును నిర్మూలనము చేయుటగాని జర్మను ప్రజల నామరూపములు లేకుండా చేయుటము గాదని ప్రకటించుటతో అత్యాకాలికముగ నా సైట్టార్ట్ ప్రభువర్గముల ప్రచార ఉద్ధృతము తగ్గినది. ఇనా 1943 మార్చి 10 వ తేదీన ఈ విషయమై ప్రభువులసభలో జరిగిన చర్చలను విపక్షనేత నాయకుల ఉపన్యాసములను పరిశీలించిన జర్మనీపై పగ సాధింపవలెననే పట్టుదల ఏమీ తగ్గినట్లు కనుపించదు. అయినా ప్రభుత్వసభ్యులు సైమన్ ప్రభువు మార్షల్ స్టాలిన్ ప్రకటనను ఆమోదించుచు, బ్రిటిష్ ప్రభుత్వ విధానమున్నూ అంతేనని ప్రకటించుటవల్ల యూరప్ యుద్ధము ముగిసిన తరువాత శాంతిసమావేశమునమరొక వర్సెల్స్ సంధి తయారుకాక పోవచ్చుననె ఆశ కలిగినది. తదనంతర సంఘటనలు తిరిగి నిరాశాజనకములుగనే ఉన్నవి.

పరాజిత జర్మనీని పరిపాలించు పద్ధతి గురించి అనేక ప్రణాళికలు బయలు దేరినవి. అమెరికా కోశాధికారి మార్గెంతో జర్మనీని కేవలము వ్యావసాయిక దేశముగ మార్చుమనినారు. జర్మనీని మూడు రాజ్యాలుగా విభాగించవలసిందని సమ్నర్ వెల్స్ సూచించినారు. నిర్దాక్షిణ్యమైన, కఠినమైన పెత్తనం, కాలపరిమితిలేక, జర్మనీపై మిత్రరాజ్యాలకు ఉండాలని వాన్సిట్టార్ట్ హెచ్చరించినారు. తమ విజయోన్మాదములో, భావికాలపు శాంతిభద్రతలు సుస్థిరముగా ఉండు లాగున తగిన చర్యలు తీసుకోవాలనే ఆత్రంలో ప్రధాన, ప్రాథమిక న్యాయసూత్రములను, ధర్మ సిద్ధాంతములను విస్మరించుచున్నారని ఇటీవల ప్రసంగములే గాక, సంఘటనలున్నూ ప్రకటించు చున్నవి. శాంతిని సుస్థిరముచేయవలసిందే. శాంతికి భంగము కలిగించు దుష్టశక్తుల నన్నింటిని నిర్మూలనం చేయవలసిందే. అట్టి శక్తులు తిరిగి తలెత్తకుండా తగిన కట్టుబాట్లు అవసరమే. కాని ప్రస్తుతము అగ్రరాజ్యములు అనుసరించుచున్న పథకము ఎంతవరకు ఈ లక్ష్యసిద్ధికి ఉపకరించునన్నదీ ఇప్పటికీ అనుమానములతో కూడుకునే ఉన్నది. "వర్సెల్స్ ఒడంబడిక" ఫలితమే నేటి ప్రపంచ సంగ్రామమనీ, 1919 నుంచీ మిత్రరాజ్యాలు జర్మన్ ప్రజల అవమానించిన విధము, అణచివేసిన పద్ధతి ఫలితమే 1933 లో హిట్లరు జర్మనీ నేతగా రావడం అని ఈ నాటికీ విషయజ్ఞులు భావించుచున్నారు.

యుద్ధానంతరం జర్మనీ ప్రతిపత్తి విషయంలో యాల్టాసమావేశానంతరం గావింపబడిన నాయకత్రయ ప్రకటన చరిత్ర చర్విత చర్వణం కానున్నదని సూచించుచున్నది. జర్మనీని నాలుగు భాగములుగ చీల్చి రష్యా, బ్రిటన్, అమెరికా ఫ్రాన్సు దేశములు పాలించునని, ఈ విధానము ఎంత కాలమువుంటునో క్రమేపి గాని నిర్ధారణ కాదని ఆ సందర్భమున ప్రకటింపబడినది. సైనిక తత్త్వమును, యుద్ధ ప్రయత్నమును, వీటికి ప్రాపుగానుండు ఆయుధబలమును నామ మాత్రముగ లేకుండ చేయుట అవసరమే. కాని యుద్ధములు కేవలము ప్రజల మనఃప్రవృత్తిపై ఆధారపడి యుండవు. సామాన్యముగ పైకి గోచరించు కారణములుగాక, అంతర్గతముగ యున్నలకు దారితీయు అనేక ఇతర పరిస్థితులు అసలు కారణములు. గత త్రివర్షములలో జరిగిన [illegible] ప్రపంచ సంగ్రామములను [illegible] జర్మనీదే [illegible] కేవలము [illegible] కానన్నను. 1944 అక్టోబరులో అప్పటి అమెరికా విదేశాంగ మంత్రి హల్ [illegible] ప్రకటించినట్లు "భగవంతుడు జర్మన్ ప్రజలను, జర్మన్ జాతిని ప్రత్యేకించి ఆ విధముగా పుట్టించడం చేసియుండలేదు." మిత్రరాజ్యములు బానిసవ్యాపారమును సాగించుచునని కానని కనుక జర్మన్ ప్రజలు మిత్రరాజ్యముల బానిసలుగా చేయబడరని స్పష్టముగా ప్రకటించినప్పటికిని మిత్రనాయకులు ఈ ఉదార లక్ష్యములను, ఉన్నత సిద్ధాంతములను స్మరించి తృతీయ ప్రపంచ సంగ్రామమును నివారింప కలుగుదురను ఆశ కింతవరకునూ వీరి ప్రకటనలు ఎడమిచ్చుటలేదు.

ఒకరి దుశ్చర్యలకు మరొకరిని శిక్షించుట న్యాయ సమ్మతమూ ధర్మబద్ధమూగాదని నాగరిక ప్రపంచము ఎన్నడో సిద్ధాంతీకరించినది కనుక నాజీల దుష్కృత్యములకు జర్మను ప్రజల శిక్షింపమని రూజ్‌వెల్టు ఇచ్చిన హామీని అయినా నేటి మిత్రనాయకులు పాటించెదరా?

"శాంతి ధర్మ బద్ధముకావలెను. అంటే శాంతి అనేది చండశాసనముగా ఉండరాదు. ఎవరికీ అన్యాయము జరుగరాదు. జపాన్ జర్మనీలు దీనావస్థ పాలు కాకూడదు. శాంతి జీవితమును అందరూ సమానముగానే పంచుకొనవలెను. బలవంతముగ నిరాయుధులై పోయిన వారిని ఆయుధ బలముతో శాంతి యుతము చేయకము పనికిరాదు. అందరూ నిరాయుధులు కావలెను. బల ప్రయోగము ద్వారా శాంతిని రక్షించెదమని తలంచుట స్థిరశాంతికి చిహ్నముగాదు. పగ సాధింపుకు శాంతి నిర్మాణములో ఎట్టి అవకాశమూ ఉండరాదు." అను గాంధిమహాత్ముని హితవును పాలించి మిత్రనాయకులు సుస్థిర ప్రపంచశాంతికి పునాదుల వేయగలుగుదురా?

నిర్మాణశిక్షా శిబిరం

చిలువూరులో ప్రారంభోత్సవం

తెనాలి, మే 8: ఈ తాలూకా చిలువూరులో నిన్న సాయంత్రం శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు జిల్లా కాంగ్రెసు సమితి వారి నిర్మాణశిక్షాశిబిరం ప్రారంభించారు. అనేకచోట్లనుంచి సుమారు 2 వేల మంది జనం వచ్చారు. త్రివర్ణ జాతీయ పతాకాలతో శిబిరం అలంకరించారు.

వచ్చిన ప్రముఖులకు మంతెన వేంకటరాజుగారు సభవారికి తెలియజేసిన తర్వాత జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు వన్నవ వేంకట్రావుగారు శిబిర ఆవశ్యకత వివరించారు. అంబటి [illegible] గారు జాతీయపతాకం ఎగురవేస్తూ ఈ చావులూరు లోనే జరిగిన పోరాటాలను వివరించారు. ఇదే మన విజయచిహ్నం. దీని క్రిందనే స్వరాజ్యం పొందగలము. దీని రాయనే నిర్మాణకార్యక్రమం చేయవలెనని బోధించారు.

ఆపైన బెజవాడ గోపాలరెడ్డిగారు శిబిరం ప్రారంభిస్తూ మళ్లీ ఇన్నాళ్లకు ఇంత పెద్దసమావేశం చూడ గలిగినందుకు పొంగిపోయినారు. కాంగ్రెసు చేసిన పోరాటాలకు ప్రజలే బలమని చెయుతూ, ఈ పోరాటాలవల్ల సాధించే స్వరాజ్యము అందరికీ భుక్తమూ వున్నారు. దేశంలో స్వరాజ్యతృష్ణ అపూర్వమైన స్వాతంత్ర్య కిరుతు మొక్కవోని కట్టి కొరడా దెబ్బలు కొట్టినప్పుడు కూడా ఎన్ని కష్టాలు సహించినప్పటికీ సహనశక్తి చలించలేదని ప్రస్తావిస్తూ దేశకుస్థితిని వివరించి చెప్పారు. స్వరాజ్యానికి పునాదులు వేస్తున్నాము. అందుకే నిర్మాణశిక్షణ నియమాలు పెడుతున్నాము. మన శక్తివల్లనే స్వరాజ్యం వస్తుంది. ఏనాడైనా బ్రిటిషు ప్రభుత్వం గాంధీజీతోను, కాంగ్రెసుతోను రాజీపడక తప్పదని గోపాలరెడ్డిగారు చెప్పారు.

అనంతరం క్రొవ్విడి లింగరాజుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. నిర్మాణ కార్యక్రమ తత్త్వమును విశదీకరించి [illegible] 25 సంవత్సరాల [illegible] చేశారు. మానంట [illegible]గారు, [illegible] గారు, [illegible] గారు, అయ్యదేవర కాళేశ్వరరావుగారుల అనంతరం [illegible] వ. వేంకట్రావుగారి ఆశీర్వచన వాచకంతో సభ ముగిసింది.

హిట్లరు మృతిపై మరొక గాథ

రష్యన్ ఫిరంగుల కెర అయ్యాడు?

లండన్, మే 12: రష్యను ఫిరంగిగుండ్లు దెబ్బకు హిట్లర్ ఛాన్సలరీలోనే ఏప్రిల్ 21 వ తేదీనే ప్రాణాలు కోల్పోయాడనీ అతని దేహంపై ఛాన్సలరీ గోడలు పడి ఉన్నాయనీ హిట్లరు లయజను ఆఫీసరు చెప్పినట్లు డెయిలీ మెయిల్ ప్రత్యేకవిలేఖరి అలెగ్జాండర్ క్లిఫర్డు వ్రాస్తున్నాడు. ఈ విలేఖరి మాంట్గుమరి శిబిరంలో ఉంటున్నాడు.

హిట్లరు వ్యస్నియుండెననీ, కలత చెందెననీ, అయినా ఆరోగ్యంగాను, తెలివిగానే ఉండెననీ ఉత్తరాన్నుంచి, దక్షిణాన్నుంచి బెర్లిన్‌కు సహాయం వస్తుందని ఆశిస్తున్నాడనీ ఆ అధికారి చెప్పాడు. కాని ఏప్రిల్ 21 వ తేదీరాత్రి సోవియట్ ఫిరంగులు ఛాన్సలరీని కూల్చటంవల్ల హిట్లరు హతుడైపోయాడు.

"హిట్లర్ తప్పక మరణించే వుంటాడు"

కెయిజర్ కుమారుని అభిప్రాయం

లిండావరస్సు, మే 11: కెయిజర్ చక్రవర్తి పెద్దకుమారుడు (విల్ హెల్మ్ రాజకుమారుడు) ఇంటర్‌వ్యూలో "జర్మనులు సద అవివేకులు," అని అంటున్నాడు. ఇతడు ఫ్రెంచివారికి ఖైదీగా చిక్కాడు. లిండా అనే పట్టణంలో బంధీగావున్నాడు. "జర్మనులు వివేకహీనులు; మొదట కైజర్‌ను, తర్వాత హిండెన్‌బర్గ్‌ను, ఆ తర్వాత హిట్లరును అనుసరించారు. ఈ యుద్ధం కేవలం ఉన్మాదమే."

హిట్లర్ చచ్చిపోయినాడా అని ప్రశ్నించగా, "చచ్చిపోయాడనే నా నిశ్చితాభిప్రాయం. నాజీ నియంత యుద్ధరంగంలోనే తెల్లసుర్రంపక్కి అంతర్థానమవుతాడని మొదటినుంచీ నా విశ్వాసం."

హిమ్లర్ జాడ?

లండన్, మే 12: ఏప్రిల్ 21 న కౌంట్ బెర్నడోట్‌ని ల్యూబెక్‌లో కలుసుకున్న తర్వాత హిమ్లర్ జాడ తెలియరాలేదు. మిట్టన్‌డార్ఫ గ్రామంలో మాశాడని బవేరియన్లు అంటారుగాని అమెరికన్ సేనలు పత్తాదియ్యాగా వానిజాడే తెలియలేదు.

డేనిష్ సరిహద్దున ఫ్లెన్స్‌బర్గులో ఒక ఇంటి కిటికీలోంచి చూస్తుండగా హిమ్లరును చూశానని ఒక ఆర్. ఎ. ఎఫ్. అధికారి చెప్పాడు. కాని శోధించగా కానరాలేదు. (రాయిటరు)

హేర్ హిట్లర్ కళేబరం దొరికిందా?

న్యూయార్కు, మే 9: గోరింగు, కెస్సల్ రింగు అమెరికా 7-వ సేనకు కొరికిపోయారని పారిస్ నుంచి వచ్చిన వార్తలను బట్టి తెలుస్తోంది.

తనకు హిట్లరు మరణశిక్ష విధించాడనీ, మార్చినెలనుంచీ తాను ఇప్పుడు దొరికిన ప్రదేశంలోనే ఉంటున్నట్లూ గోరింగు చెప్పాడు.

మిత్రరాజ్యాలవారు జర్మను పంక్తుల వెనుక గురిచూచి బాంబులు వేయడం, ఫైటరు విమానాలను చాలా తక్కువ ఎత్తున నడపడం, జర్మన్ హారులను భయకంపితుల చేయడం మూలంగానే జర్మనులు ఓడిపోయారని కెస్సల్రింగ్ చెప్పాడు.

హిట్లర్ చనిపోయాడనే తాను నమ్ముతున్నట్లూ, అతడు ఆత్మహత్యచేసుకొని ఉండడనీ, కడపటివరకూ బర్లిన్‌లోనే వుండి అక్కడే చనిపోయి ఉంటాడనీ, మార్షల్ స్టాలిన్ సైనిక తంత్రంలో చాలా ఘనుడనీ, రష్యన్ సైనికునికంటే జర్మన్ సైనికుడే మెరుగనీ కెస్సల్రింగ్ అన్నాడు.

యుద్ధంలో ఓడిపోయినట్లు ఒప్పుకోంటావా అంటే సేనాపతి తన సేనలకు ఆజ్ఞలిస్తూ ఉండగలిగినంతకాలం ఓడిపోయినట్లు ఎంచడానికి వీలులేదన్నాడతడు. విమానాయుధాలు ఉపయోగించాలని జర్మనీ నైన్యం దిగూ దబ్బపెట్టలేదన్నాడు.

హిట్లర్, హిమ్లర్, విలియం జాయిస్ ఐర్లాండు పల్లిపోయాటు అబద్ధమని డబ్లిన్ నుంచి తెలిసింది.

బర్లిన్‌లో రష్యన్లశోధన ఫలితంగా హిట్లర్ వేనని అనుకోనేందుకు అవకాశాలున్న కళేబరాలు నాలుగు కనిపించాయట. ఈనాలుగూ కూడా మాడి మసై పోయాయట. ఈ కళేబరాలను కొలిచి ఫోటోగ్రాఫులు తీయించి పరిశీలిస్తున్నారు.

హిమ్లర్ స్వీడన్ వచ్చాడన్న వార్తకు ఆధారంలేదని ఆ దేశపు విదేశాంగశాఖ వారు ప్రకటించారు.

నార్వేలో జర్మన్ కమిషనర్ [illegible] ఆత్మహత్య చేసుకొన్నాడని తెలుస్తోంది.

[illegible] 1940 ఏప్రిల్ [illegible] వహించాడు.

నార్వేలో జర్మన్లు స్థాపించిన [illegible] ప్రభుత్వ ప్రధానమంత్రి [illegible] క్విస్లింగ్ ఆస్లోలో [illegible] అరెస్టు యినాడు. అతనితో మంత్రులు కొందరు కూడాపోలీసు స్టేషన్‌కు వచ్చి లొంగుబాటునా అని చెప్పుకొన్నారు.

శాంతిసంస్థ సమర్థమూ సార్థకమూ కావాలంటే-

భారతదేశాన్ని స్వతంత్రం చెయ్యాలి

మద్రాసు పెద్దల సూచనలు

చెన్నపురి, మే 11: లోకశాంతి సాధనాలను నిర్మించే సంస్థ సమర్థమూ, సార్థకమూ కావాలంటే శాంతికాముకులైన సభ్యుల సర్వస్వతంత్ర హోదాను నిలబెట్టడంపై ఆధారపడి ఉంటుందని రైటానరబుల్ శాస్త్రి, సర్ ఎస్. గోపాలస్వామి, సర్ అల్లాడి, టి. ఆర్. వి. శాస్త్రి, కె. శ్రీనివాసన్, సుబ్బరాయన్ దంపతులు, గురుస్వామిగారలు శాన్‌ఫ్రాన్సిస్కో శాంతిసభకు ప్రధానంగా చెప్పారు. వారి సూచనలివి.

(1) జనరల్ అసెంబ్లీవారి ఎదుటకు వచ్చిన తగాదాలను సెక్యూరిటీ కౌన్సిలుకు గాని, ప్రపంచ న్యాయస్థానంవారికి గాని అసెంబ్లీ వారి ఇష్టానుసారం పంపే అధికారం ఉండాలి.

(2) తగాదాలో పార్టీలైనవారు ఆ తగాదాకు సంబంధించి అసెంబ్లీలో గాని, కౌన్సిలులో గాని ఓటు చెయ్యరాదు.

(3) ఇతరరాజ్యాలతో తన సర్వస్వతంత్రహోదా భంగంవచ్చిందని గాని, ప్రమాదం మూడిందనిగాని ఒక రాజ్యం ఫిర్యాదుచేసినప్పుడు ఫలాన విధంగా కౌన్సిలువారు చర్య తీసుకోవాలని సూచించుటకు అసెంబ్లీవారు చెయ్యగల అధికారం ఉండాలి.

(అ) ఆసమయంలో ఫిర్యాదుచేసిన రాజ్యంపై బలప్రయోగం జరిగియుండక పోవచ్చు లేదా బెదరింపు లేకపోవచ్చు. (ఆ) రెండురాజ్యాల అసమానత్వంలోనూ, అంతరంలోనూ, ఒక రాజ్యానికిఉండే అధికబలాన్ననుసరించి ప్రపంచశాంతికి ముప్పురానున్నదని తట్టితే చాలు.

(4) ప్రపంచ ప్రణాళికలోని ప్రయోజనాలను, సిద్ధాంతాలను నిబంధనలను ఏ రాజ్యమైనా ఉల్లంఘించినట్లయితే నిష్పక్షంగా దాన్ని విచారించే అధికారం ప్రపంచ న్యాయస్థానానికి ఉండాలి. సమయానుసారంగా జనరల్ అసెంబ్లీకిగాని, కౌన్సిలుకు గాని చెప్పవక్కరలేకుండా కార్యకలాప నిబంధనలు తయారు చేసుకొనే అధికారం ప్రపంచ న్యాయస్థానానికి ఉండాలి.

(5) తమ ఎదుటగాని, ప్రపంచ న్యాయస్థానం వారి ఎదుటకు గాని ఫలాన విషయాలు రావచ్చునని ఫలాన విధంగా తేదమ్మనని కార్య నిబంధనావళిని అసెంబ్లీ వారు తీసుకుపట్టి ఏర్పరచుకోవచ్చు. నేరు మొదలవనంతగా ఇతరరాజ్యంచే మరొక రాజ్యం బొక్కివెయ్యబడినప్పుడు ఏదే ఏజెన్సీ ద్వారా ఈ సంగం న్యాయస్థానం వారి ఎదుటకు రావచ్చునో న్యాయస్థానంవారు [illegible] ఉంచవచ్చు.

(6) ప్రపంచ న్యాయస్థానంవారిచ్చిన తీర్పులను పాలించే విధి, బాధ్యత సెక్యూరిటీ కౌన్సిలుపైన ఉంచియుండాలి.

సూచనలను ఉపోద్ఘాతంగా ఇట్లా చెప్పారు: శాన్‌ఫ్రాన్సిస్కోలో నిర్మించే శాంతిపథకాలూ, సంస్థలూ అన్నీ సరళసభ్యులూ, శాంతికాములూ అయిన రాజ్యాలు, ఇతర సభ్యరాజ్యాల సర్వస్వతంత్రహోదానూ, సమానత్వాన్ని ఎంతవరకు పాటించి, నిలబెట్టగలవో—దాన్నిపై ఆధారపడి ఉంటాయి. లేకపోతే బలవంతులు, బలహీనులపై అధికారం చలాయించటానికి ఒక సాధనంగా ఈ సంస్థ తయారవుతుంది. గత జాతిసమితి విఫలమైనా, రాజ్యాంగాన్ని ప్రపంచం మళ్లీ వదిలుకోవ నిశ్చయించదు. సర్వస్వతంత్ర రాజ్యాల సమానత్వాన్ని ఇవ్వనిహోదా లేని రాజ్యాలహోదా — నిలవలేకపోయినట్లయితే, ఈ రాబోయే సంస్థ అన్యాయాన్ని నిర్మూలించటంలో గాని, జాతులను, జాతులమధ్య సంఘర్షణను తప్పించటంలో గాని భవిష్యత్ ప్రపంచానికి ఒరిక బోనిగ ఏమీ ఉండబోదు. పై విషయాలను ఆలోచించి మేము సూచనల చేశాం.

మా సూచనలు ప్రధానంగా భారత దేశానికి మరీ ముఖ్యమైనవి. మానవస్వేచ్ఛకోసం చేసిన అపారత్యాగంవల్లా, తరతరాలుగ శాంతి ఆదర్శాలను కట్టుబడి ఉంటూ వస్తున్నందువల్లా ధర్మయుద్ధరహిత మార్గం ద్వారా ప్రపంచసమస్యల పరిష్కారానికి సహాయపడిన శాంతికాములూ, స్వేచ్ఛాప్రియులు అగు రాజ్యాలకూటంలో భారతవర్షం ప్రవేశించటం యుక్తమే. మిత్రరాజ్యాలతో సమాన హోదాకలిగియున్న భారతదేశం సర్వ స్వతంత్రస్థాయికి రావటానికిచేంటే ఆటంకాలకీ సభలో తొలగించాలి. తొలగించటానికి అనువైన భారతదేశానికి అధికారం ఉంది. [illegible] ఇప్పటికైనా [illegible] భారతదేశంపై సర్వ స్వతంత్ర రాజ్యంగా [illegible] భారత [illegible] స్వతంత్ర హోదాను [illegible] ప్రభుత్వం [illegible] మంత్రి [illegible] ప్రధాని [illegible] భారత

జర్మనీలో నిజపాన్ రాయబారి అరెస్టు

చాలామంది ఉద్యోగులు లోబడ్డారు

స్టాక్‌హోమ్, మే 12: జర్మనీలోని జపాన్ రాయబారి విడిలోషే ఓషిమాయున్నూ, మరి దాదాపు 130 మంది జపాన్ రాయబారి కార్యాలయోద్యోగులున్నూ 150 లేక 200 మంది జర్మన్ మంత్రి వర్గోద్యోగులున్నూ అమెరికా 7 వ సేనకు లోబడినారు. జర్మనీ ఆర్థిక మంత్రి వాల్టర్ ఫంక్ కూడా వీరిలో ఉన్నాడు.

సైన్యమే ఏజెన్సీకి, టోకియోలోని 'అసాహిషింబున్' అనే పత్రికకూ చెందిన 4 గురు జర్నలిస్టులు కూడా అరెస్టయారు.

ఫంక్‌తో జర్మనీ పోస్టు మాస్టరు జనరలున్నూ, రైష్ ఛాన్సలరీ అధికారి డాక్టర్ హాన్స్ లామర్సున్నూ కూడా ఉన్నారు.

రూజువెల్ట్ సతి

(1 వ పేజి తరువాయి)

మను పెంపొందించుటలో భారతప్రజ లెదుర్కొనుచున్న సమస్యల విషయమై మనలో చాలమందికి యేమియు తెలియదు. బ్రిటిషుప్రభుత్వమువారును, భారత ప్రజలును ఉత్తరోత్తరా పరిష్కరించుకొనవలసిన సమస్యల విషయమైయూ మనకేమియూ తెలియదు. [illegible] తెలియక [illegible] చేయగలుగుటకు [illegible] మనకు [illegible] గలరు.

ప్రజాస్వామ్యం వట్టి [illegible] అందాం.

మేము చేసిన సూచనలు [illegible] దింది సమ్మతమే బ్రిటను, భారతదేశాలు సర్వస్వతంత్ర హోదాపై ప్రపంచ న్యాయస్థానం విచారించి తీర్పు ఇవ్వవలసి ఉంటుంది. ప్రపంచ ప్రణాళికలోని ప్రధాన సూత్రం శాంతి కాముకులైన రాజ్యాల సర్వ స్వతంత్ర హోదా నిలబెట్టడమే. ప్రపంచ న్యాయస్థానం మాపరంగా తీర్పు ఇచ్చేటట్లయితే బ్రిటను ఆ విధంగా కట్టుపడి ఉండవలసి ఉంటుంది.

ఇండియా బ్రిటను స్వంత వ్యవహారంకాదు

బ్రిటనుతో మేము చేసిన సంప్రదింపులు ఫలితంగా సమస్యను పరిష్కరించుకోవటం దుర్ఘటం. వారిస్తున్న సంస్కరణలు స్వతంత్ర హోదాను సంబంధించవేదు. పరిపాలనకు మాత్రమే సంబంధించినవట. ఈశాంతి సంస్థలో బ్రిటనూ, ఇండియా సమానరాజ్యాలు. ఈ వ్యవహారం బ్రిటను స్వంత వ్యవహారమనీ, ప్రపంచ న్యాయస్థానం యెదుట రాకూడదనీ సోసెయ్యటం తగదు. అట్లా జరగనియ్యరాదు. ఇది అత్యవసరమైన సమస్య అవటంవల్ల ఇతర భారత మిత్రుల సంప్రదింపకనే ఇది శాన్‌ఫ్రాన్సిస్కోకు పంపాము. భారతీయులెల్లరూ మాప్రతిపాదనల బలపరుస్తారనుకుంటాము.

డంబర్టన్ ఓక్సుసభలో శాంతిసంస్థను సర్వస్వతంత్రరాజ్యాలనే సభ్యులుగా చేర్చుకోవలెనను పునాది వాసున్నది. సెక్యూరిటీ కౌన్సిలులో రాజ్యత్రయ ప్రతినిధులకే ప్రాబల్యం ఉంటుంది. తగవులను వారికేవదిలేస్తే ఎవరికి నష్టంకలిగే సమస్య వస్తే వారుపట్టుబడుకూడంజే, వారివల్ల, నష్టపోయేరాజ్యానికి న్యాయం జరుగుతుందా అన్నది సందేహాస్పదమే.

అయినా రాజ్యాలమధ్య తగవులు ప్రపంచశాంతికే ముప్పుతెచ్చేదాకా పెరగనివ్వటం తగదు. బాధనందిన రాజ్యమే వాసమస్యపరిష్కారం చెయ్యాలని అడిగే హక్కుకలిగి ఉండాలిగాని సెక్యూరిటీ కౌన్సిలువారి దయాదాక్షిణ్యాలకు వదిలెయ్యరాదు. ప్రపంచ న్యాయస్థానం రాజకీయ దౌర్బల్యంతో నిమిత్తంలేకుండానే (క్రమశః) ఆయారాజ్యాలమధ్య, యావత్ప్రపంచానికి న్యాయనిర్ణయాలు త్వరితంగా జరగగలవని ఆశిస్తున్నాము.

పట్టణ వార్తలు

శ్రీమన్నారాయణ భక్తసభ

పండిత చక్రవర్తి శ్రీనివాస రంగాచార్యులవారు రేపు (13-5-45 ఆదివారం) సాయంత్రం 4 గంటలకు వరదా ముత్తియప్పన్ వీధిలోని వరదరాజస్వామి వారి ఆలయంలో '[illegible]' [illegible] చెప్పెదరు.

తెలుగు హరికథ

[illegible] గారు, [illegible] వారు [illegible] 13, 14, 15 తేదీలలో [illegible] హరికథ [illegible] జరిపెదరు.

ఆంధ్రవిజ్ఞానసమితి

"[illegible]" [illegible] 13-5-45 న సాయంత్రం 6-30 గంటలకు [illegible] "ఆహారములు [illegible]" [illegible] [illegible] ప్రసంగించెదరు.

భారత దేశోద్ధరణం లోకోద్ధరణం
శ్రీమతి కమలాదేవిగారి లేఖ

సూరతు, మే 11: శ్రీమతి కమలాదేవి గారు అంతర్జాతీయ మహిళా సమితివారికి హెచ్చరిస్తు యీ క్రింది రీతిగా ఒక లేఖ వ్రాసెను.

భారతదేశమునకు అంతర్జాతీయ ప్రతిపత్తి సక్రమంగా లేనందుకు భారత మహిళాసంఘం చింతించుచున్నది. ఇది పరాధీనరాజ్యమై యుండుటవల్ల అంతర్జాతీయ పురోభివృద్ధికి భారతదేశం తోడ్పడజాలకున్నది. భారత దేశ జాతీయ నాయకులు జైళ్ళలో నిర్బంధింపబడి యున్నారు. గవర్నరులే నిరంకుశ ప్రభుత్వం సాగిస్తున్నారు. అందుకు ఫలితంగా కోట్లకొలది భారతీయులు తిండి లేక క్షామ పీడితులై కృశిస్తున్నారు.

బ్రిటిషు వైఖరి భారతదేశ విషయములో మార్పు చెందునో లేదో సందేహాస్పదంగా ఉంది.

అంతర్జాతీయ మహిళామండలిలో భారత మహిళాసభ అంతర్భాగంగా చేరియున్నది. కాని అస్వతంత్ర భారత దేశ విషయములో యీ అంతర్జాతీయ సంస్థ యొక్క అభిప్రాయ వైఖరి ఎట్టిదో స్పష్టీకరించవలసినదిగా కోరుచున్నాను. భారత దేశోద్ధరణమే అంతర్జాతీయోద్ధరణమనుకున్నా వలసరాజ్యాల అభ్యుదయమనుకున్నా సాధనభూతము కాగలదు.

కార్బెట్టు ఆష్బీగారి ప్రత్యుత్తరం

కమలాదేవిగారి లేఖకు కార్బెట్టు ఆష్బీగారు యీ క్రింది రీతిగా జవాబు వ్రాసింది:—

భారతదేశసమస్య బ్రిటిషు సామ్రాజ్యానికి మాత్రమే సంబంధించిన సమస్య కాదు. అది అఖిలప్రపంచసమస్య.

శత్రు విముక్తరాజ్యాల విషయములో ఆయా దేశ ప్రజలకు స్వాతంత్ర్య మొసంగబడునని ప్రకటింపబడెను. ఫ్రెంచి ఇండోచైనా విషయములో డిగాల్ గారు అట్టి ప్రకటన చేశారు.

పసిఫిక్కు ప్రాంతంలో పచ్చిమాటికగల ఈస్టుయిండీసు దీవులు మొదలగు వలస రాజ్యాల విషయంలో హాలండు ప్రభుత్వం పెద్ద సంకల్పమును ప్రకటించింది.

ఇంగ్లాండులో పార్లమెంటు ఎన్నికలు జరుగనున్నవి. ఇప్పుడున్న ప్రాతకాలపు సభ్యవర్గంపోయి కొత్త మనస్తత్వం గల వారు పార్లమెంటు సభ్యులుగా వస్తారు. అప్పుడు అంతర్జాతీయ వ్యవహారాలలో నూతన దృక్పథం బ్రిటిష్ అధికారవర్గానికి ఏర్పడగలదు.

అంతర్జాతీయ మహిళా మండలిలో భారత దేశ ప్రతినిధికి కూడా సమాన గౌరవ ప్రతిపత్తి కలదు.

చిమూరు – అష్టి నిందితులు
అప్లికేషన్ తోసివేసినారు

నాగపూర్, మే 9: చిమూరు అష్టి నిందితుల విషయములో దాఖలు చేసిన హెబియస్ కార్పస్ దరఖాస్తును నాగపూరు హైకోర్టువారు తోసివేసినారు.

దరఖాస్తు అంశము — న్యాయబద్ధముగా అధికారములేని ఒక సెషన్సుజడ్జి ఎగ్జిక్యూషన్ వారంట్లు అమలుపరిచినాడు.

ఈ అప్లికేషను మొదట ఇద్దరు న్యాయమూర్తులు విని భిన్నాభిప్రాయులయినారు. ఒకరు అప్లికేషన్ అంగీకరించవలెనన్నారు. రెండోవారు తోసివేయవలెనన్నారు. అప్పుడు దాన్ని మూడో న్యాయమూర్తికి పంపించినారు. అయనా దాన్ని తోసివేయవలెనన్నాడు.

దానిమీద తాజా అప్లికేషన్ దాఖలు చేసినారు. తోసివేయమన్న యిద్దరు న్యాయమూర్తుల అభిప్రాయాన్ని ఆ అప్లికేషనులో ఆక్షేపించినారు. న్యాయమూర్తులు సోమవారమునాడు ఈ అప్లికేషన్ను విన్నారు. దీన్ని తోసివేయడానికే నిశ్చయించినారు.

నిందితుల పేర్లు

(1) తులశీరాం సఖరాం పచగరే	30 సం॥	అష్టి
(2) ఉకడయీ అనంత్ భోయి	30 ,,	,,
(3) వినాయక్ బాబు రావుఖోపే	32 ,,	చిమూరు
(4) దాదా గణపతి బేల్దారు	20 ,,	,,
(5) గణపత్ బాలాజి నాహాయిన్	30 ,,	,,
(6) గోపాల్ కేశవ కొటేకర్	20 ,,	,,
(7) ఖారాంసాహిబా సాశేవన్	23 ,,	,,

శ్రీకాకుళం, మే 6: ఉత్తరసర్కారు జిల్లాలలో క్షామ, రోగ, ఆహారాదివిషయం లో రిలీఫ్ కార్యక్రమాలు జరుపుటకై శ్రీ కె. ఫేమసేంకరంగారిని ప్రత్యేకాధ్యక్షునిగా ప్రభుత్వం నియమించింది. వీరి కార్యాలయం శ్రీకాకుళంలో ఉంటుంది.

బ్రిటనులో దేశరక్షణ నిబంధనల రద్దు

లండన్, మే 7: యూరపు యుద్ధం అంతమొందడమునుబట్టి సత్వరంగా బ్రిటనులో అమలునందు ఉంచిన దేశరక్షణ నిబంధనలు రద్దుగావింపబడెనని రాయిటరు విశేషవిలేకరి తెలుపుచున్నారు. పత్రికలను అణచివేసే అధికారం విచారణ లేకుండా వ్యక్తులను నిర్బంధించే నిబంధన; ఊరేగింపులు, సభలు నిషేధించే నిబంధనలు రద్దుచేయబడ్డవని హోము సెక్రటరీ హెర్బర్టు మారిసన్ గారు నేడు పార్లమెంటులో ప్రకటించారు. విచారణలేకుండా వ్యక్తులను నిర్బంధించే 18 బి నిబంధనక్రింద అరెస్టుగావింపబడిన వారి సంఖ్య 1940 ఆగస్టులో 1428 అయి యుండెను. బ్రిటిష్ ఫాసిస్టు నాయకుడు సర్. ఆస్వాల్డు మోస్లీకూడా యీ 18 బి నిబంధనక్రిందే అరెస్టు అయినాడు. గత మార్చిలో యీసంఖ్య 50 కు తగ్గినది.

కలెక్టరువద్దకు రాయబారం

గుంటూరు, మే 3: ఆంధ్ర రాష్ట్ర ఎరుకలమహాసంఘ ప్రధాన కార్యదర్శి రామేశ్వరం నాగయ్య, ఉపకోశాధ్యక్షుడు హనుమంతరావు, యస్. వి. డి. దత్తం, (రాష్ట్ర) ఎరుకల మహాసంఘం తరపున గుంటూరుజిల్లా సాంఘికుల ఇబ్బందులు, అపకారములగూర్చి గుంటూరు జిల్లా కలెక్టరు వద్దకు 1 వ తేదీ రాయబారముగా వెళ్లిరి. ఒక మహాజరు యిచ్చారు. ఈవిషయము పరిశీలించి కావలసిన సహాయము చేస్తానని కలెక్టరు చెప్పాడు.

మదరాసు ధరలు

మదరాసు, మే 12:

వేరుసెనగ; (531 పౌం॥ బా॥ 1-కి ఎక్కు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషినుపప్పు దిబ్బ ఆపీసు షేరు 57-0-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1-కి చెక్కురకం 144-0-0 ఎక్కు పెల్లర్ (పేట్లు టాక్సుతోసహా) రు 158-0-0 ఆంధ్రా నూనె 38 పౌనుగల డబ్బా 1-కి 18-0-9 కొబ్బరికాయలు (సిలోను రకం) 1100-కి 130-0-0 150-0-0 : రెండోరకం కొడవాబేరి 95-0-0, 105-0-0 : ఆముదము (మిల్ డెలివరి) ఎక్కు పెల్లరు వస్ ఇంగ్లీషు కాండి 500 పౌనుఅగంది 190-0-0. చక్కెర : కానుపూరు 52-6-0 53-1-0.

బంగారు: వెండి : నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి (చిల్లరధర) 49-6-0 తెల్ల బంగారు తులం 73 8-0. సీమవెండి తులము 100-కి (రెడి) 128-0-0 తులం వెండి 1-కి 1 5-0.

లండన్ వెండి మార్కెట్టు

లండన్, మే 11:

వెండి వ్యాపారం మందంగా నుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను.

	నిన్నటి ధర	నేటి ధర
హాజరు	25½	25¼
వాయిదా	25¼	25¼

బంగారు

సున్నితమైన బంగారుకడ్డీలు ఔన్సు 1-కి హాజరు షి. 8-8-0 షి 8-8-0.

లండన్ వేరుశెనగ మార్కెట్టు

లండన్, మే 11:

వేరుసెనగలు కోరొమాండల్ పప్పు — ఇండియా తూర్పుకోస్తా సరకు టన్ను 1 కి నామకం

	నిన్నటిధర	నేటి ధర
	షి. 30-15-0	షి. 30-15-0
పడమటి కోస్తా సరకు టన్ను 1 కి నామకం	షి. 30-15-0	షి. 30-15-0

న్యూయార్కు దూదిమార్కెట్టు

న్యూయార్కు, మే 11:

న్యూయార్కు దూది : మే 22.95 / 22.95 జూలై 22.72 / 22.72 అక్టోబరు 22.20 / 22.21 డిసెంబరు 22.09 / 22.09 జనవరి 22.06 / 22.06 మార్చి 21.99 / 22.00 మే 21.89 / 21.89 జూలై 21-71/21-71, అక్టోబరు — —

మిడ్లింగ్ హాజరు	23.18
జూలై (గరిష్ఠధర)	22.77
(కనిష్ఠధర)	22.69

జూలై వాయిదా ధరలు

నేటిప్రారంభం రేటు	22.70
నిన్న ..	22.78
నేటి ముగింపు రేటు	22.72
నిన్న ..	22.69

మదరాసు రేడియో
మే 14 సోమవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30: మ॥ 1-0 యస్. ఎ. కళ్యాణి (వీణ) మ॥2-10 సా॥ 5-30 రాజలక్ష్మి సంతానం మ॥ 2-30 సా॥ 7-15 యల్. దొరస్వామిరెడ్డి మ॥ 3-0 సా॥ 4-30 టి. యస్. గోమతి రా॥ 8-0 తిరుచినాపల్లిలో వసె తండాపూడు నారాయణ స్వామి పిళ్లె రా॥ 10-0 ఏ. ఐ. ఆర్. వాద్య గోష్ఠి

మదరాసు 2. ఉ॥ 7-40: మ॥ 2-5 తెలుగులో వార్తలు సా॥ 7-0 జపాను దుస్వప్నము నడిగడ్డపై దండయాత్ర (తెలుగు ప్రసంగం. సా॥ 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం)

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0; మధుకరి (నాగస్వరం) సా॥ 6-0 యం. యస్. పల్లప్ప రా॥ 8-0 టి. వి. నారాయణస్వామి పిళ్లె రా॥ 10-0 కిరాద్దుల.

ఆంధ్ర బ్యాంకు, లిమిటెడ్.
షేర్ హోల్డర్లకు నోటీసు.

ఇందుమూలముగ తెలియపరచు మన దేమనగా, 29-వ వార్షిక సాధారణ సభ్యుల సమావేశము కార్యక్రమమును జరుపుటకుగాను బ్యాంకు సాధారణ సర్వసభ్య సమావేశము మచిలీపట్నం; కోనేరుసెంటరు రోడ్డు, బ్యాంకు రిజిస్టర్డు ఆఫీసునందు 1945 మే 27 ఆదివారమునాడు సా॥ 4-30 గం॥లకు జరుగును.

సమావేశ కార్యక్రమము

1. 1944 సం॥ డిశెంబరు 31-వ తేదితో అంతమైన సంవత్సరమునకు, డైరెక్టర్ల నివేదిక, ఆడిటుచేయబడిన బ్యాంకు ఆదాయవ్యయపట్టిక, 1944. డిశెంబరు 31-వ తేదితో అంతమైన సం॥నకు బాధ్యతలనుల లెక్కలు, అందుకొని, చర్చించి ఆమోదించుట.
2. డివిడెండు డిక్లేరుచేయుట.
3. ఆర్టికిలు 91 క్రింద విరమించుచు తిరిగి ఎన్నికకు అర్హులైయున్న మెసర్సు రావుసాహెబ్ గోట్ల వేరయ్య నాయుడు, పిల్లారిశెట్టి పార్థసారథినాయుడు, దారా విశ్వేశ్వరరావు, కాజేసల్లి శ్రీరాములుగార్ల స్థానే నలుగురు డైరెక్టర్లను ఎన్నుకొనుట.
4. ఈ సంవత్సరమునకు ఆడిటర్లను నియమించి వారి పారితోషికము నిర్ణయించుట.

మరియు ఇందుమూలముగ తెలియజేయున దేమనగా, ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్ మెంబర్ల రిజిస్టరు 1945 మే 21 మొదలు 1945 జూన్ 2-వ తేదీవరకు (రెండురోజులు సహా) సదాయబడి ఆకౌంటులో షేర్ల ట్రాన్సుఫరు రిజిస్టరు చేయబడదు.

(బోర్డువారి అనుమతిని)

కే. వారణాసి, M. A., B. Com.
LL. B., C.A.I.I.B.,
జనరల్ మేనేజరు.
మచిలీపట్నం, 3-5-1945.

WANTED

WANTED FOR SIR C. R. REDDY MUNICIPAL COLLEGE, ELLORE, (SECOND GRADE) NEWLY AFFILIATED.

1. Principal on Rs. 250-25/2-400.
2. One Lecturer in each for English, Telugu, Mathematics Physics, Chemistry and History on Rs. 125-10/2-185-15/2-200.
3. One Assistant Lecturer in Sanskrit on Rs. 105-10/2-175
4. One Urdu Munshi on Rs. 60-5/2-80
5. One Physical Director on Rs. 10.-5/2-130

Full particulars giving qualifications, age, caste, mother-tongue previous experience and service should be furnished with copies of testimonials. The candidate selected for appointment as Principal and Lecturers for Physics and Chemistry should join duty on 1—6—1945 or earlier. Candidates selected for interview should appear at their cost. Applications should reach the Commissioner, Ellore Municipality, on or before 21—5—1945.

Municipal Office, Ellore, D/ 5—5—1945.
S. ANKANNA, Commissioner

స్వాతంత్ర్య ఆదర్శం

చివరకు పొందే అవకాశం వుండాలి

ఫిస్కో సభకు రష్యా సూచన

న్యూయార్కు, మే 11: ట్రస్టీగా స్థాపించు ప్రపంచ భద్రతా సంస్థయందు చేర్చబడు వలసరాజ్య ప్రజలందరికి చివరకు స్వాతంత్ర్యం పొందే అవకాశం వుండాలని, మాలటోవు గారి అసిస్టెంటు ఆర్కాడియా సోబోలెవ్ గారిద్వారా రష్యా పెద్ద ఐదురాజ్యాల "ట్రస్టీ షిప్" సభయందు సూచించెనని సాన్ ఫ్రాన్సిస్కో నుండి న్యూయార్కు టైమ్సు పత్రికకు వార్త వచ్చెను.

ఈ సూచనయొక్క ఉద్దేశాన్ని అమెరికా బ్రిటను ఫ్రాంసులు కాదనలేదుగాని, ఇపుడు పాలితులుగానున్న ప్రజలకు స్వాతంత్ర్యం ఎన్నటికైనా వచ్చితీరాలనే నియమం విధిస్తే ఆ రాజ్యాలలో సైనిక అవసరాల ననుసరించి శిబిరాలు స్థాపించుటకు ముందుగా యీ వాగ్దానం అడ్డురాగలదేమోనని సందేహిస్తున్నారు.

ఈ ఆదర్శాన్నైనా సర్వహక్కుల ప్రణాళిక (చార్టరు) యందు చేర్చుటకు రష్యనులు పట్టుపట్టెదరో లేదో చూడవలసియున్నది అని న్యూ. యా. టైమ్సు వార్త సందేహించుచున్నది.

పరాధీన జాతుల దృక్కులు

శాన్ ఫ్రాన్సిస్కోపై లగ్నమైనవి

శాన్ ఫ్రాన్సిస్కో, మే 9: జేమ్సు మార్లో ఇట్లా వ్రాస్తున్నారు:- వలస రాజ్యాల్లో దాస్యపాశాల్లో పడివున్న రంగు జాతులూ, అల్పసంఖ్యాకులూ దృష్టి శాన్ ఫ్రాన్సిస్కోపై లగ్నమైవుంది. మానవ్న ఈ పీక, పోగొట్టడానికి మాయనమాపే పక్షపాతాన్ని నిర్మూలించటానికి మిత్రరాజ్యాలు ముందుకేమన్నా దారిచూపుతాయా? ధర్మానికి సమానత్వానికి ఈ సభ హామీ నివ్వగలదా? మానవుని హక్కులను గౌరవిస్తారా? అని వలస ప్రజలుపృచ్ఛ చేస్తున్నారు.

మిత్రరాజ్యాలవారు శాంతి ఉద్దేశ్యాలను గూర్చి చెప్పిన ఈ క్రిందిమాటలకు అమెరికన్ నీగ్రోలు అసంతృప్తి కెందారు. లోక ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, ఇతర మానవ్యక సమస్యల పరిష్కారానికీ, మానవహక్కులను గౌరవించటానికీ, ప్రోత్సహించటానికీ, ప్రవృద్ధం చెయ్యటానికీ, జాతి, మత, భాషా, లింగభేదాల దాటి, సర్వులకూ ప్రధాన స్వాతంత్ర్యం ఉండేట్టు చెయ్యటానికి మిత్రరాజ్యాలవారు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రణాళిక వల్ల ప్రధానంగా ఆయా రాజ్య స్వంత వ్యవహారమైన విషయాల్లో జోక్యం కలిగించుకోటానికిన్నీ లేదా అలాటి విషయాలన్నీ పరిష్కారానికి సభ్యులైన రాజ్యాలు దాఖలుచేసుకోవలెనన్నీ ఈ ప్రణాళికల వల్ల ఈసంస్థకు అధికారమివ్వటమైనది."

ఈ రెండవ వాక్యానికి అసమ్మతి తెలుపుతూ నీగ్రో నాయకులైన వాల్టర్ వ్హయిట్, డబ్ల్యు. డ్యూబోయిస్ గారలు స్టెటెనస్‌కు వ్రాశారు. "మీ ప్రణాళికలోని రెండో వాక్యం చెల్లుబడి అయితే లోక సంస్థ వలసల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవటానికి వలనుపడదు. ఏ దేశంలోని ఏ వర్గంయొక్క హక్కులను రక్షించటానికి గూడా వీలుపడకపోవచ్చు. మరో హిట్లరు సముద్భవిస్తే మత, జాతిభేదాను ఎదుర్చటానికి వీలుండదు." అని వారు వ్రాశారు.

జర్మనీ ఆక్రమణ

రష్యాపై బ్రిటన్ అమెరికా అనుమానాలు

లండను, మే 8: ఆక్రమించుకున్న జర్మనీ ప్రాంత పరిపాలనకై బ్రిటిషు, అమెరికను ప్రభుత్వాలు వేగిరం సన్నాహాలు ముగిస్తున్నవి. నలుగురు సేనానులతో మిత్రపాలనాకూటం ఏర్పడుతుంది. అమెరికా ప్రతినిధి ఐసెన్‌హోవరు, మాంట్గమరీ, అలెగ్జాండరులలో ఒకరిని బ్రిటను వరిస్తుంది. అలెగ్జాండరే ఎన్నిక కావచ్చును. అలసిస్తే రష్యాతో రాజకీయంగా చిక్కులు రావచ్చునని బ్రిటను అమెరికాలు వెంటనే పరిపాలనకు పూనుకో ఆరాటపడుతున్నవి. మాస్కోలోని స్వతంత్ర జర్మను సమితినే తాత్కాలిక జర్మను ప్రభుత్వంగా ఏర్పాటుచేసే ఉద్దేశం లేదని రష్యనులు గట్టిగా చెబుతున్నారు. అయినప్పటికీ పోలెండును పురస్కరించుకొని ఇంకా తీవ్రభేదాలు పొడమితే రష్యా విరుద్ధంగా ప్రవర్తించవచ్చునని ఇక్కడి రాజకీయ అన్వేషకులనుకుంటున్నారు. రష్యా కనక అలా ప్రవర్తిస్తే అందుకు పోటీగా బ్రిటను అమెరికాలు నుగో జర్మను ప్రభుత్వం రుండ్‌స్టెడ్ మొదలైన బందీ సేనానులతో ఏర్పాటు చేయవచ్చును.

కాంగ్రెసు పేరు వినియోగించరాదు

గాంధిజీ వ్యక్తిగతాభిప్రాయం

మహాబలేశ్వర్, మే 10: కాంగ్రెసు అధ్యక్షుడున్నూ వర్కింగుకమిటీయున్నూ లేనందువల్ల అన్నిరాష్ట్రీయులలోనూ ప్రతి కాంగ్రెసువాదియున్నూ తానే కాంగ్రెసు అధ్యక్షుడుగా భావించుకొని తనకు తోచినట్టుగా స్వాతంత్ర్యసంపాదనమే ప్రధానాశయముగా పెట్టుకొని పనిచేయవలెనని గాంధీమహాత్మకు ఒక ప్రకటనను చేసినారని పత్రికలలో వెలువడింది. ఆ విషయముగా గాంధీమహాత్ముడు ప్రకటనను చేయలేదని ఆయన అంతరంగిక కార్యదర్శి ప్యారేలాల్ ఈ విషయముగా తెలియజేస్తున్నారు: ఈ ప్రకటనమువల్ల చాలా చిక్కులు వచ్చేటట్లు ఉన్నవి. అందువల్ల యథార్థము కనుకోవలసిందని శ్రీ రాజగోపాలాచార్యులు గారున్నూ శ్రీ నగసు వంచద్ కరణాన్నూ లంతివార్తల నిచ్చినారు. దానికి గాంధీమహాత్ముడు ఈ విషయముగా చెప్పినాడు. "నేను ఎన్నడూ అటువంటి ప్రకటనము చేయలేదు. కాంగ్రెసు అధ్యక్షుడున్నూ ఆయన అనుచరులున్నూ జయిలులో ఉన్నారు. కాబట్టి కాంగ్రెసు సభ్యులు వారి స్వతంత్రబుద్ధితో పనిచేయవలెను. కాని ఏ ఇతరసంస్థ పేరు పెట్టుకొన్నప్పటికిన్ని కాంగ్రెసుసంస్థగా పరిగణించడానికి వీలులేదు. ఆయాసంస్థలవారు కాంగ్రెసుఉద్యేశ్యాలను వారు శ్రద్ధాభక్తులతో పాటించి పనిచేయవచ్చును. కాని ఆ చేసేదంతా వారి స్వంత పూచీ మీద చేయవలసిందే తప్ప కాంగ్రెసు పేరుతో కాంగ్రెసు నిర్ణయము అని చెప్పి చేయడానికి వీలులేదు. ఇది నా వ్యక్తిగతాభిప్రాయము" అని గాంధిజీ చెప్పినాడు.

"గాంధి నన్ను మోసగిస్తున్నాడు"

అమెరీకి జిన్నా వ్రాసిన లేఖ

మహాబలేశ్వరం, మే 11: బొంబాయిలో ప్రకటింపబడుతున్న మాతృభూమి అనే గుజరాతీ పత్రికలో ఇండియా కార్యదర్శియగు అమెరీకి జిన్నా గారు వ్రాసిన లేఖయున్నూ, అమెరీ గారు వ్రాసిన జవాబున్నూ ప్రకటింపబడెను. ఈ ఉత్తర ప్రత్యుత్తరములు గాంధీ జిన్నా సంభాషణలు జరుగకపూర్వము వచ్చినవి. ఈ ఉత్తర ప్రత్యుత్తరములను గాంధీజీ చదువుకొనగానే ఆయన మనస్సుకు కొంత ఆందోళన కలిగి నిన్న రాత్రి మామూలు వేళకు నిద్రపోలేదు. ఒక గంట ఆలస్యంగా నిద్రపోయెను. ఈ దినంగా ప్రకటింపబడిన యీ లేఖల విషయంలో జిన్నాగారు ఏమి చెప్పుతారో ముందుగా చూచి అటుపిమ్మటనే మహాత్ముడు తన అభిప్రాయములను చెప్పగలడు.

అమెరీకి గత సంవత్సరం జూలై 24 తేదీని కాశ్మీరములోని శ్రీనగరునుండి జిన్నాగారు వ్రాసిన లేఖలో యీ క్రిందివిధిగా వ్రాశారు:-

నా రాజకీయ నియమములు చాలా కఠినమైనవి. మన కిద్దరికి ఉత్తర ప్రత్యుత్తరములు జరుగుచున్న సమయంలో నేను గాంధి మహాత్మునితో సంభాషించుటకు ఒప్పుకోవలసినది కాదు. కాని, గాంధీతో మాట్లాడుటకు నేనిప్పుడు నిరాకరించినట్లయితే కాంగ్రెసువాదులైన హిందూసంఘము లేదు పత్రికలు నన్ను కూలనాడి కుయుక్తులను కల్పించి నన్ను అనేక అపవాదులపాలు చేస్తారు. అందువల్ల మహమ్మదీయ పక్షమునకు కొంత అప్రతిష్ఠ ఏర్పడి పలుకుబడి తగ్గగలదు. గాంధీ యీ పర్యాయము నామీద ఏ తంత్రాంగం ప్రయోగించదలంచియున్నాడో చూడవలెననే కుతూహలంతో యిప్పుడు గాంధీజీతో మాట్లాడుటకు ఒప్పుకొన్నాను. గాంధీజీ యిప్పుడు చాలా శ్రద్ధాసక్తులతో నన్ను వలలో వేసికొనవలెననే ప్రయత్నం చేస్తున్నట్లుగా నాకు స్పష్టమగా బాగా గోచరిస్తోంది. మా సంభాషణలు జరుగుచున్న సమయంలో ఏమైనా కొత్త విశేషాలు తలవని తలంపుగా సంభవిస్తే మీకు తెలియజేస్తూ ఉంటాను.

లేఖ వ్రాయలేదు

మద్రాస్, మే 11: బొంబాయిలోని 'మాతృభూమి' అనే గుజరాతీ పత్రికలో ఇండియా కార్యదర్శికి జిన్నాగారు వ్రాసిన లేఖగా యొకటి ప్రకటింపబడెను. ఇది కేవలము అభూత కల్పనయని నేను జిన్నాగారు తెలియజేస్తూ యిలా ప్రకటన చేశారు:

మాతృభూమి అనే పత్రికలో నా లేఖగా ప్రకటింపబడిన దానిని చూచాను. అదే ఇంగ్లీషు పత్రికలలో కూడా ప్రకటింపబడినది. ఇదంతా కేవలం అభూత కల్పన. అటువంటి ఉత్తరప్రత్యుత్తరములు నాకు ఇండియా కార్యదర్శికి మధ్య ఎన్నడు జరిగియుండలేదు. గాంధీతో నేను సంభాషణలు జరుపుటకు పూర్వము శ్రీనగరునుండిగాని జూలై 24 తేదీనిగాని అటుపిమ్మటగాని నేను అమెరీకి ఉత్తరము వ్రాసియుండలేదు. ఈ లేఖలు అసత్యములు. నిరాధారములైనవి.

నోటీసు

కుందపూర్ డి॥ ముం॥ కోర్టు
ఓ. ఎస్. 33/1945.

వాది:—రామకృష్ణ అడిగ.

ప్రతివాదులు:—1. తిమురప్ప అడిగ, 2. సుబ్రాయ అడిగ, 3. నరసింహ అడిగ, 4. శీనప్ప శేరెగార.

3 వ ప్రతి వాది నాగప్ప అడిగ కుమారుడు నరసింహ అడిగకు, C/o సురభోజ ఆచార్య హోటల్, కర్నూలు కసబా, కర్నూలు జిల్లా.

దావాలో వివరించిన కుటుంబా స్తులను పంచుకొని స్వాధీనపరచుకొనుటకు మీ మీద వాది యీ దావా తెచ్చియున్నందువల్లనున్నూ, సదరు దావా విచారణకు 2-6-1945 తేదీ వాయిదా వేయబడియున్నందువల్లనున్నూ, పైన తెలిపిన ప్రతివాది స్వయముగాగాని ప్లీడరుద్వారాగాని, పై తేదీన పగలు 11 గం॥కు కోర్టులో హాజరు కావలసియున్నది. లేనియెడల అతని పరోక్షమున దావా విచారింపబడును.

(కోర్టువారి అనుమతిని.)

కుందపూర్, 8-5-1945.
కే. రఘునాథ్ షినాయి, వాదివైపు వకీలు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.